# INDIRA GANDHI NATIONAL OPEN UNIVERSITY
# VISAKHAPATNAM REGIONAL CENTRE

## VIGILANCE AWARENESS WEEK-2019

### (INTEGRITY-A WAY OF LIFE)

IGNOU OBSERVES VIGILANCE AWARENESS WEEK-2019

- Vigilance Awareness Week at IGNOU from 28th October to 2nd November 2019
- Main Theme is "Integrity-A way of Life"
- Various Competitions for the students to be organized
- The Regional Director administered Integrity Pledge

As mandated by the Central Vigilance Commission, Govt. of India, IGNOU Regional Centre, Visakhapatnam is observing Vigilance Awareness Week from 28th October to 2nd November 2019. The main theme for the Vigilance Awareness Week this year is "Integrity- A way of Life". Dr. S. Raja Rao has inaugurated the week in the premises of Regional Centre on 28.10.2019 and addressed staff and Students. He informed that Visakhapatnam Regional Centre is planning conduct various co-curricular activities for the college students and school children on this occasion to sensitize them on the main theme of the Vigilance Awareness week. He also added that the Vigilance Awareness Week will also be observed at various Learner Support Centres under Visakhapatnam Region. He requested all the staff and public to understand the main objectives of Vigilance Awareness Week and to perform the day-to-day activities both in the office and daily life with utmost honesty and transparency for the betterment of the society as well as the country. He also urged the staff to take Integrity as a part of life. He administered Integrity Pledge to the officers and staff of IGNOU.

Dr. G. Dharma Rao, Assistant Regional Director, Sh. A. Lakshmipathi Rao, Assistant Registrar and other IGNOU staff participated in this programme.

# Integrity Pledge

I believe that corruption has been one of the major obstacles to economic, political and social progress of our country. I believe that all stakeholders such as Government, citizens and private sector need to work together to eradicate corruption.

I realize that every citizen should be vigilant and commit to highest standards of honesty and integrity at all times and support the fight against corruption.

I, therefore, pledge:

- To follow probity and rule of law in all walks of life;
- To neither take nor offer bribe;
- To perform all tasks in an honest and transparent manner;
- To act in public interest;
- To lead by example exhibiting integrity in personal behaviour;
- To report any incident of corruption to the appropriate agency.

## ADMINISTERING INTEGRITY PLEDGE TO IGNOU STAFF





# విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 29-10-2019 VIJAYABHANU DAILY • VISAKHAPATNAM సంపుటి : 43 స


# ఇగ్నోలో విజిలెన్సు వారోత్సవాలు

- 28 అక్టోబరు నుండి 2 నవంబరు వరకు
- ఈ సంవత్సరం ప్రధానాంశంగా సమగ్రత-ఒక జీవన విధానం
- విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీల నిర్వహణ
- సమగ్రతా ప్రతిజ్ఞ చేసిన అధికారులు, ఉద్యోగులు




విశాఖ సిటీః భారత ప్రభుత్వం, కేంద్ర విజిలెన్సు కమీషన్ ఆధ్వర్యంలో అక్టోబరు 28 నుండి నవంబరు 2, 2019 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించే విజిలెన్సు వారోత్సవాలు స్థానిక ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో ప్రారంభమయ్యాయని ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు తెలియజేసారు. ఈ సంవత్సరం సమగ్రత-ఒక జీవన విధానం అనే అంశాన్ని ప్రధానంగా తీసుకొని దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ, ఇతర సంస్థలలోనూ వివిధ కార్యక్రమాలు చేపడతారని, విశాఖపట్నం ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలోనూ, దాని పరిధిలోని అధ్యయన కేంద్రా లలోనూ విద్యార్థుల నుద్దేశించి వివిధ విద్యా విషయక పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. విజిలెన్సు వారోత్సవాల ప్రారంభం సందర్భంగా 28.10.2019 న ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో అధికారుల చేత, ఉద్యోగులచేత సమగ్రతా ప్రతిజ్ఞను చేయించిన ఆయన, ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు. ఉద్యోగులందరూ ఈ వారోత్సవాల ఉద్దేశ్యాన్ని గ్రహించి, కార్యాలయంలో గానీ, ఇతర ప్రదేశాలలో గానీ తమ దైనందిన కార్యకలాపాలలో నిజాయితీని, పారదర్శకతను పాటించి తద్వారా సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే వ్యక్తిగత జీవితంలో గానీ కార్యాలయ విధుల్లోగానీ నిజాయితీగా మెలగడాన్ని పాటిస్తూ, ప్రోత్సహిస్తూ సమగ్రతను జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. జి. ధర్మారావు, సహాయ రిజిస్ట్రారు శ్రీ. ఏ.ఎల్.పి. రావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
బుధవారం ● 30 అక్టోబర్ 2019 । సంపుటి : 22 సంచిక : 92 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీ
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

# ఇగ్నోలో విజిలెన్స్ వారోత్సవాలు

విశాఖపట్నం న్యూస్‌లీడర్ : ఇగ్నో సంస్థలో అక్టోబర్ 28నుంచి నవంబర్ 2వరకు విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని సంస్థ రీజినల్ డైరెక్టర్ ఎస్ రాజారావు అన్నారు. ఈ వారోత్సవాల ముఖ్యోద్దేశము సమగ్రత- జీవిత మార్గమని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం సమగ్రత ప్రతిజ్ఞను చేయించారు. కేంద్రప్రభుత్వ ఆదేశానుసారమే ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కళాశాల-పాఠశాల విద్యార్థులకు విశాఖలోని ప్రాంతీయ కేంద్రంలో సహ పాఠ్య కార్యక్రమాలు నిర్వహించడానికి ఆలోచిస్తున్నామన్నారు. విజిలెన్స్ వారోత్సవాల ప్రధాన లక్ష్యాలను అర్థం చేసుకోవాలని, కార్యాలయ రోజువారీ జీవితంలో సమాజంతోపాటు దేశ శ్రేయస్సుకోసం నిజాయితీ పారదర్శకత పాటించాలని చెప్పారు. సమగ్రత జీవితంలో ఒక భాగంకావాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్ డా. జి ధర్మారావు, ఎస్‌ఎ లక్ష్మీపతిరావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఇగ్నో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
మంగళవారం 29 అక్టోబరు 2019

## ఇగ్నోలో విజిలెన్స్ వారోత్సవాలు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ఇగ్నోలో సోమవారం విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించారు. ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ ఎస్.రాజారావు నేతృత్వంలో ఉద్యోగులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేయించారు. ఈ ఏడాది 'సమగ్రత - ఒక జీవన విధానం' అంశంపై ఇగ్నో అధ్యయన కేంద్రాల్లో పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ ధర్మారావు, సహాయ రిజిస్ట్రార్ ఎ.ఎల్.పి.రావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.




ప్రతిజ్ఞ చేస్తున్న ఇగ్నో ఉద్యోగులు

# విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభం

సాక్షి
విశాఖ సిటీ
మంగళవారం । 29 । అక్టోబర్ । 2019

**ఇగ్నో ఆధ్వర్యంలో**

ఇందిరా గాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ప్రాంతీయ కార్యాలయంలో విజిలెన్స్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇగ్నో విశాఖపట్నం డైరెక్టర్ డాక్టర్ రాజారావు ఈ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీ, పారదర్శకతను దేశ ప్రజలు ప్రాధాన్యమివ్వాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఇగ్నో సహ సంచాలకుడు డాక్టర్ జి.దర్మారావు, సహ రిజిస్ట్రార్ ఏఎల్‌పీ రావు పాల్గొన్నారు.

ఆరిలోవ: అవినీతికి దూరంగా ఉంటామని, ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందిస్తామని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ఏఎస్పీ

ఆంధ్రభూమి
మంగళవారం 29 అక్టోబరు 2019

**ఇగ్నోలో ...**

భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో విజిలెన్స్ అవేర్‌నెస్ వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయని ప్రాంతీయ సంచాలకులు ఎస్ రాజారావు తెలిపారు. ఈ సందర్భంగా తొలుత సిబ్బంది, విద్యార్థులచే సమగ్రతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యలయం, ఇతర ప్రాంతాల్లో నిజాయితీ, పారదర్శకత పాటిస్తూ అవినీతిని నియంత్రించాలని సూచించారు. నిజాయితీగా మెలుగుతూ, పాటిస్తూ, ప్రోత్సహిస్తూ సమగ్రతను పాటించాలన్నారు.

ఆంధ్రజ్యోతి
మంగళవారం 29 అక్టోబరు 2019

## ఇగ్నోలో విజిలెన్స్ వారోత్సవాలు

**ఏయూ క్యాంపస్, అక్టోబరు 28 :** ఇందిరా గాంధీ సార్వత్రిక యూనివర్సిటీ (ఇగ్నో) విశాఖ ప్రాంతీయ కేంద్రంలో సోమవారం విజిలెన్స్ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇగ్నో కార్యాలయంలో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ ఎస్.రాజారావు వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సమగ్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ వారోత్సవాలు నవంబరు 2వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు రాజారావు తెలిపారు. సమగ్రత ఒక జీవన విధానం అనే అంశంపై ఈ ఏడాది వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉద్యోగులందరూ




సమగ్రత ప్రతిజ్ఞ చేస్తున్న ఇగ్నో ఉద్యోగులు దృశ్యం

వారోత్సవాల ఉద్దేశాన్ని గ్రహించి కార్యాలయంలోగాని, ఇతర ప్రదేశాల్లోగాని తమ దైనందిన కార్యకలాపాల్లో నిజాయితీ, పారదర్శకతను పాటించి తద్వారా సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు.

వార్త
మంగళవారం 29, అక్టోబర్ 2019

# ఇగ్నోలో విజిలెన్స్ వారోత్సవాలు

## ప్రధానాంశంగా సమగ్రత, ఒక జీవన విధానం

## విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీల నిర్వహణ




**అల్లిపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

భారత ప్రభుత్వం కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుంచి నవంబరు 2 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించే విజిలెన్స్ వారోత్సవాలు స్థానిక ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో ప్రారంభమయ్యాయని ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డా.ఎస్.రాజరావు తెలిపారు. ఈ సంవత్సరం సమగ్రత–ఒక జీవన విధానం అంశంపై ప్రధానంగా తీసుకొని దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ విశ్వవిద్యాలయాల్లోనూ ఇతర సంస్థలలోనూ వివిధ కార్యక్రమాలు చేపడుతారని, విశాఖ ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలోనూ దాని పరిధిలోని అధ్యయన కేంద్రాలలోనూ విద్యార్థులనుద్దేశించి వివిధ విద్యా విషయక పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విజిలెన్సు వారోత్సవాలు ప్రారంభం సందర్భంగా సోమవారం ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో అధికారుల చేత, ఉద్యోగులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఈ వారోత్సవాల ఉద్దేశ్యాన్ని గ్రహించి కార్యాలయంలో గాని, ఇతర ప్రదేశాలలో గానీ తమ దైనందిన కార్యకలాపాలలో నిజాయితీని, పారదర్శకతను పాటించి తద్వారా సమాజాభివృద్ధికి దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. వ్యక్తిగత జీవితంలో గానీ కార్యాలయ విధుల్లోగాని నిజాయితీగా మెలగడాన్ని పాటిస్తూ ప్రోత్సహిస్తూ సమగ్రతను జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా.జి. ధార్మరావు సహాయ రిజిస్ట్రారు ఏ.ఎల్.పి.రావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
మంగళవారం, 29 అక్టోబర్ 2019

## ఇగ్నోలో విజిలెన్స్ వారోత్సవాలు

విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్28 (ప్రభన్యూస్)ః విశాఖపట్నం ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఇగ్నో ప్రాంతీయాధికారి డాక్టర్ ఎస్ రాజా రావు ప్రారంభించారు. ఈ వారోత్స వాలు వచ్చే 2 వ తేదీవరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వ్యాస రచన, వక్రృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇగ్నో కార్యా లయంలోసిబ్బంది, విద్యార్థులు ప్రతిజ్ఞ చేసారు. సమగ్రత ఒక జీవన విధానం అనే అంశాన్ని ప్రధానంగా తీసుకుని దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ విశ్వవిద్యా లయాల్లోనూ ఇతర సంస్థలలోనూ వివిధ కార్యక్రమాలు చేపడతారని విశాఖపట్నం ఇగ్నో ప్రాంతోయ కేంద్రం లోనూ దాని పరిధిలోని అధ్యన కేంద్రాలలోనూ విద్యార్థులనుద్దేశించి వివిధ విద్యా విషయక పోటీలు నిర్వవిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ జి. ధర్మారావు, సహాయ రిజిస్ట్రా ర్ ఏ.ఎల్.పి రావు తదితర ఉద్యోగు లు పాల్గొన్నారు.